సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 14 ఫిబ్రవరి 2024 : పేజీలు 10

### ప్రజావాణి కార్యక్రమంలో

# ఆర్జీలను స్వీకరించిన కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రజావాణి కార్యక్ర మంలో వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరి ంచేలా తగిన చర్యలు తీసుకోవాలని హైదరా బాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికా రులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజలు ఇచ్చిన ఆర్జీలను ఏప్పటి ఫిర్యా దులను అప్పుడే పరిష్కరించాల న్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మిగతా 2లో

### వరద ముంపు నివారణకు చేపట్టిన

# నాలా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

## జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): వరద ముంపు నివారణ కు చేపట్టిన నాలా అభివృాఎద్ధి పనులను పూర్తి చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం లింగోజిగూడ కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, అదనపు కమిషనర్ లేక్స్, సిసిపి, ఎస్.సి లేక్స్, ఎల్ బి నగర్ జోన్ ఎస్.ఈ ఇతర శాఖల అధికారులతో సరూర్ నగర్ సర్కిల్ లోని తపోవన్ కాలనీ, గ్రీన్ పార్క్ కాలనీ లలో కమిషనర్ పర్యటించి మిగతా 2లో

# రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందితకు గాయాలు

## నల్లగొండ సమీపంలోని చర్లపల్లిలో ఘటన



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో నల్లగొండ బహిరంగసభకు కంటోన్మెంట్ నుంచి పార్టీ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. సభ ముగిసిన అనంతరం మిగతా 2లో

# పెండింగ్ పనులపై సమీక్ష

## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ లో ఉన్న పెం డింగ్ ప్రాజెక్టులపై మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధికా రులతో సమీక్ష సమా వేశం ఏర్పాటు చేశారు. సమీక్షలో భాగంగా పనుల పురోగతి, చేపట్టాల్సిన మిగతా 2లో



## వరద ముంపు నివారణకు చేపట్టిన

# నాలా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**మొదటి పేజి తరువాయి :**పలు అభివృఎద్ధి పనులను పరిశీలించారు. సరూర్ నగర్ చెరువు అప్ స్ట్రీమ్, ఇన్ లెట్ల ను పరిశీలించారు. నాలా, బ్రిడ్జి వద్ద ఇరువైవులా పూడిక చేయాలని అధికారులను ఆదేశించారు. సరూర్ నగర్ చెరువు అభివృఎద్ధి పనుల పై లేక్స్ అధికారుల తో చర్చించి అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చెరువు సమీపంలోని కాలనీ గ్రీన్ పార్క్, తపోవన్ కాలనీ ఎఫ్.టి.ఎల్ సమస్యను, సరూర్ నగర్ సరస్సు మురుగునీటి ప్రవేశం హెచ్.ఎం.డి.ఏ నిర్వహిస్తున్న ఎస్.టి.పి పూర్తిచేయాలని, ఎస్.ఎన్.డి.పి క్రింద నిర్మించిన శంకేశ్వర్ మసీదు వద్ద స్మార్ట్ వాటర్ డ్రైన్ యొక్క. అవుట్ లెట్ సమస్య తీర్చాలని కార్పొరేటర్ కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లేక్స్ శివ కుమార్ నాయుడు, యస్ సి లేక్స్ ఆనంద్, సి సి పి రాజేంద్రప్రసాద్ నాయక్, ఎల్ బి నగర్ యస్ సి అశోక్ రెడ్డి, సర్కిల్ 4, సర్కిల్ 5 డివ్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సినీ హీరో సుమన్, తల్వార్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పవన్‌లను కలిసిన క్లైంట్ ఆన్ అడ్వెంచర్ సభ్యులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః క్లైంట్ ఆన్ అడ్వెంచర్ క్లబ్ అధ్యక్షుడు ధీరజ్ శేషు,

### యువతకు మనోధైర్యం, ధృఢ సంకల్పం అవసరమన్న సుమన్

సభ్యులు శశికాంత్, సాయి సిద్దార్ద్, దాత్రిక్ ఇతర సభ్యులు ప్రముఖ సినీ హీరో సుమన్, తల్వార్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కోపూరి పవన్ కుమార్‌లను కలిసి తమ క్లబ్ కార్యకలాపాలు, రాక్ క్లైంబింగ్ ట్రెక్కింగ్ ఇతర సామాజిక కార్యక్రమాల గురించి తెలిపారు. రాక్ క్లైంబింగ్ ట్రెక్కింగ్ లను ఒక క్రీడగా ప్రచారం చేయాలని తమ ధ్యేయమని సభ్యులు అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. సుమన్, పవన్‌కుమార్‌లను తమ క్లబ్‌లో గౌరవ సభ్యులుగా ఉండాలని అభ్యర్దించారు. స్పందించిన సుమన్, పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ రాక్ క్లైయింగ్ ట్రెక్కింగ్ వలన మనోధైర్యం, ధృఢ సంకల్పం చక్కటి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని, అదే విదంగా యువత సరైన మార్గంలో పయనిస్తారన్నారు. తమ అభ్యర్దనను వారు సంతోషంగా అంగీకరించారని క్లబ్ అధ్యక్షుడు ధీరజ్ శేష చెప్పారు. సాహస క్రీడల పట్ల తమ అభిప్రాయాలు ఆసక్తులతో ఏకీభవిస్తూ తాము మద్దతుగా ఉంటామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు.

## పరీక్షల్లో మానసిక వత్తిడిని ఎదుర్కొనే అంశంపై నిర్వహించిన

# అవగాహన కార్యక్రమంలో రవికుమార్‌కు ఘన సత్కారం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః శ్రీచైతన్య ఏడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స సౌజన్యంతో,ఆసిఫ్‌నగర్ మండల ట్రస్మా స్కూల్స్ ఆధ్వర్యంలో జియాగూడ కమేళా రోడ్డు కేసరి హనుమాన్ దేవాలయం సమీపంలోగల ఎస్.బి.ఏ. గార్డెన్‌లో పరీక్షల్లో విద్యార్థులు వత్తిడిని ఏదుర్కొనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంపా నాగేశ్వర్‌రావు పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంపా నాగేశ్వర్ రావు ప్రత్యేకంగా విద్యార్థులకు పరీక్షలలో మానసిక వత్తిడికి గురికాకుండ ఉండేందుకు ఎన్నో ఉదాహరణలను వివరించి, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి, వారికి తగిన అవగాహన కల్పించారు. ప్రధానంగా విద్యార్థుల ఆరోగ్యం గురించి,గణితం, సైన్స్,సాంఘిక శాస్త్రం సబ్జెక్టులపై దృష్టి పెట్టాలని, మీకు మీరే




సొంతంగా టెస్టులు నిర్వహించుకుని,ఏ సబ్జెక్టులో వెనుకబడిపోయామో గుర్తించి, ఆ సబ్జెక్టుమీద మరింత పట్టు సాధించేం దుకు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా న్యూ జెన్స్ స్కూల్ ఆఫ్ ఏక్స్‌లెన్స్ కరస్పాండెంట్ కె.రవికుమార్‌ను నిర్వాహకులు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మెమెం టోను అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్‌న గర్ మండల ట్రస్మా స్కూల్స్ గౌరవ అధ్యక్షులు గాలయ్య, అధ్యక్షులు కాపురి రవికుమార్ ,ప్రధాన కార్యదర్శి జితేందర్ సింగ్,కోశాధికారి శైలేందర్ సింగ్, శ్రీచైతన్య హైదరాబాద్ జోన్ కో-ఆర్డినేటర్ సురేష్,మెహిదీపట్నం కో-ఆర్డినేటర్స్ రవి, సురేష్,ఏ.జి. ఎం.కృష్ణ, హరికృష్ణ,కృష్ణవేణి హైస్కూల్ డైరెక్టర్ కె. రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులపై సమీక్ష

**మొదటి పేజి తరువాయి :**

పను లపై అధికారు లతో సుదీ ర్ఘంగా చర్చించారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృఎష్ణ రావు, ఎస్.ఈ సత్యనారాయణతో కలిసి ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృఎద్ధి పనులు, పెండిగ్ లో ఉన్న పలు నిర్మాణ అభివృఎద్ధి పనులు, కావాల్సిన నిధులు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృఎషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృఎద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్ లు, పార్క్ ల అభివృఎద్ధి, ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రణ, రోడ్ ప్యాచ్ వర్క్స్, విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మల తొలగింపు, లేక్ డెవలప్మెంట్, ఫుట్ పాత్ ల పై అక్రమ షావులు, పండ్లు, ఇతర బండ్ల తొలగింపు, ప్లాస్టిక్ కవర్ల నిషేదంపై తగు చర్యలు వంటి విషయాలపై ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, ఆయా విభాగాల అధికారులతో చర్చించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందితకు గాయాలు

**మొదటి పేజీ తరువాయి :**

హైదరాబాద్కు తిరిగి వస్తుండగా నార్కట్పల్లి సమీపంలోని చర్లపల్లి వద్ద ఎమ్మెల్యే లాస్యనందిత ప్రయాణిస్తున్న కారును ఆటో ఢీకొట్టింది. ఆటో రాంగ్‌రూట్లో వచ్చి కారును బలంగా ఢీకొట్టింది. దీంతో ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు ముందు భాగంలోని టైర్ ఊడిపడింది. ఈ క్రమంలో ఒక్కసారిగా జరిగిన ప్రమాదంలో కారులో ఉన్న ఎమ్మెల్యే లాస్యనందిత తలకు గాయాలయ్యాయి. ఆదే కారులో ఎమ్మెల్యేతో పాటు ఆమె సోదరి నివేదిత, ఇద్దరు గన్ మెన్లు ఉన్నారు. వీరికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. ఆనంతరం అక్కడి నుంచి వేరే కారులో హైదరాబాద్కు చేరుకున్నారు. స్వల్ప గాయాలతో ఎమ్మెల్యే లాస్యనందిత బయటప డడంతో పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి.

**ప్రమాద ఘటనపై ఆరా తీసిన కేటీఆర్..** బహిరంగ సభ అనంతరం హైదరాబాద్కు తిరుగు పయనమైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత కారు. ప్రమాదానికి గురైందన్న విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో పాటు, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖరెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్లతో పాటు బీఆర్ఎస్.పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఆశావాహ అభ్యర్థి చామకూర భద్రారెడ్డిలు ప్రమాద ఘటనపై ఆరా తీశారు. అనంతరం లాస్యనందితను ఫోన్లో ప్రమాద ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## వేదభూమి వారిచే పుస్తకాలు, టేబుల్స్ పంపిణీ





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః కళా విశారద స్వర్గీయ ఆంధ్ర సాంబమూర్తి జయంతి ఉత్సవాలలో భాగంగా వేద భూమి తరపున వనస్థలిపురంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్‌తో పాటు ఎన్జీఓస్‌కాలనీలోని వాగ్దేవి స్కూల్‌లో పిల్లకు ఉపయోగపడే విజ్ఞానాత్మకమైన పుస్తకాలను ఉచితంగా అందజేశారు. అదే కాకుండా రంగస్థల కళాకారుల ఉపయోగార్ధం రెండు టేబుల్స్ ఉచితంగా అందజేశారు. వేద భూమి వారి ఆధ్వర్యంలో స్వర్గీయ ఆంధ్ర సాంబమూర్తి జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమంలో రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారని ఈ సందర్భంగా వేదభూమి వారి తరపున సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలియజేశారు.

### రచయిత్రులకు సరోజినీనాయుడు సాహితీ పురస్కారాల ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ –కమలాకర ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భారత కోకిల డా.సరోజినీ నాయుడు జయంతి వేడుకలను త్యాగరాయగానసభలో నిర్వహించారు. ఈసందర్భంగా ముగ్గురు సాహితీవేత్తలకు సరోజినీ నాయుడుపురస్కారాలను ప్రదానం చేసారు. ఇంద్రగంటి జానకిబాల,పులిగడ్డ విజయలక్ష్మి, శైలజామిత్రలకు ఈ పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. జస్టిస్ రాధారాణి, డా.పి.మధుసూదన్‌రావు,ఆచార్య టి.గౌరీశంకర్,ప్రొ.ఎం.సులోచన అతిథులుగా హాజరయ్యారు. శశికళాస్వామి చే లలిత సంగీత కార్యక్రమం నిర్వహించారు. జి.కృష్ణవేణి,భారతి కమలాకర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రజావాణి కార్యక్రమంలో

# ఆర్జీలను స్వీకరించిన కలెక్టర్

**మొదటి పేజి తరువాయి :**మండలాల తహసిల్దార్లతో మాట్లాడుతూ వారి పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, జాప్యం లేకుండా చూడాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 59 ఆర్జీలురాగా,వాటిలో 24 గృహ నిర్మాణ శాఖకు,35 ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి,ఆర్డీవోలు సూర్యప్రకాష్,రవికుమార్‌తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ :పరిధిలోని రెడ్డి కాలనీ లో మంగళవారం కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు , సీనియర్ నాయకులు ,మహిళ నాయకు రాల్లు , విద్యార్థి నాయకులు , వివిధ కాలనీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. **(మేజర్ న్యూస్, కాప్రా)**

# వివేకంతో చేసే పని ఏదైనా సత్ఫలితాన్నిస్తుంది

- విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతులుగా ఎదగాలి
- వసంత పాలి క్లినిక్‌లో ఉచిత వైద్యం అందిస్తా
- సామాజిక సేవకులు, ప్రముఖ డా. వీరభోగ వసంతరాయలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మారుతున్న విధ్యా విధానానికి అనుగుణంగా విధ్యార్ధులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక రంగాలలో రాణించాలని తద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాల్సిన అవసరం ఉందని సామాజిక సేవకులు, ప్రముఖ వైద్యులు డా. వీర బోగ వసంత రాయలు సూచించారు. వివేకంతో చేసే పని ఏదైనా సత్ఫలితాలను ఇస్తుందని అందుకనుగుణంగా విద్యార్ధులు ముందుకు సాగాలన్నారు. డా. వీర బోగ వసంత రాయలు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, శ్రీ లత సహకారంతో ప్రముఖ మోటివేటర్ వేణుగోపాల్‌రెడ్డితో విద్యార్ధులకు మోటివేషన్ క్లాసు ఇప్పించారు. ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు మాట్లాడుతూ విద్యార్ధులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉత్తములుగా ఎదగాలన్నారు. భయంతో ఏ పని చేసినా పరిపూర్ణత సాధించలేమని, వివేకంతో చేసిన ప్రతి పని సత్ఫలితాలను ఇస్తుందన్నారు. పరీక్షల వేళ విద్యార్ధులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పుస్తక పఠనం సాగించాలన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, ఒకటి జీవనోపాధి కోసం అయితే మరొకటి ఎలా జీవించాలో నేర్పించేది అన్నారు. ఎల్బీనగర్‌లోని వసంత పాలి క్లినిక్‌లో విద్యార్ధులు, తల్లిదండ్రులకు ఉచిత వైద్య సదుపాయం అందజేస్తానని ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దులుకు వేలాద్రి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు-డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసిన రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లోక్‌సభ ఏన్నికల దృష్ట్యా కేంద్ర ఏన్నికల కమీషన్ ఆదేశాలమేరకు తెలంగాణ రాష్ట్రంలో భారీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు,డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్ బదిలీ చేశారు. బదిలీ అయిన వారిలో సి.సి.ఎల్.ఏ.లో వెయిటింగ్‌లోఉన్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టరు ముసిని వేంకటేశ్వర్లును గద్వాల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా, కె.ఆదిలక్ష్మిను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా, ఎస్. కిరణ్‌కుమార్‌ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా,మహ్మద్ అసదుల్లాను,వనపర్తి జిల్లా అదనపు కలెక్టరుగా ,డి. శ్రీనివాస్‌రెడ్డిని ,హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా, బి. కిషన్‌రావును సెక్రెటరి యేట్‌లోని జి.ఏ.డి.కి బదిలీ చేశారు. డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది సి.సి.ఎల్.ఏ.లో వెయిటింగ్ లోనున్న కేథావత్ రామకృష్ణను మహబూబ్‌న గర్ డివిజన్ ఆర్డీవోగా, డిప్యూటీ కలెక్టర్ వై. రంగనాథ్‌రావు ను,కామా రెడ్డి డివిజన్ ఆర్డీవోగా,ఏ. నిర్మలను, మహబూబ్‌నగర్ యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్.ఏ.)కు,టి. శ్రీనివాస్‌రావును, గద్వాల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్.ఏ. )కు,ఎన్. ఆర్. సరితను, నాగర్‌క ర్నూల్ జిల్లా ఆర్ అండ్ ఆర్ యూనిట్-2 (ఎల్. ఏ.)లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా,బి. అరుణారెడ్డిని, నాగర్‌కర్నూల్ జిల్లా ఎం.జికె.ఎల్.ఐ. విభాగంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా,కె. శంకర్ కుమార్‌ను,పాల్వంచ ఎస్‌ఆర్ఎల్ఐపి, (ఎల్.ఏ.) యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, రాజేంద్రనగర్ డివిజన్‌లో ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న ఈ. మల్లయ్యను, గోదావరిఖనిలోని ఎస్.సి.సి.ఎల్ .(ఎల్.ఏ.)లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా,సిరిసిల్లా జిల్లా పిఆర్ అండ్ ఆర్‌డి శాఖలో రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.శ్రీనివాస్‌ను,మెట్‌పల్లి డివిజన్ ఆర్డీవోగా బదిలీ చేశారు. మెట్‌పల్లి ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న డి. మధును,కొత్తగూడెం డివిజన్ ఆర్డీవోగా,యాదాద్రి భువనగిరి యూనిట్-2 (ఏల్.ఏ.)విభాగంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. నాగలక్ష్మిని, జహీ రాబాద్ ఎన్.ఐ.ఎం.జడ్. (ఎల్.ఏ.) విభాగంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా,నిర్మల్ జిల్లా (ఎల్.ఏ.) కలెక్టరేట్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వి. లోకేశ్వర్‌రావును, ఆసిఫాబాద్ డివిజన్ ఆర్డీవోగా, తార్నాకలోని ఐ.అండ్ సి.ఏ.డి. ఎస్.ఆర్.ఎస్.పి. లో పి.ఏ. టు స్పెషల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి. వసంత కుమారిని,జహీరాబాద్ ఎన్.ఐ.ఎం .జడ్. (ఎల్.ఏ.) విభాగంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, సిరిసిల్ల (ఎల్.ఏ.) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి. గంగయ్యను,నిర్మల్ (ఏల్.ఏ.)స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, ఆసిఫాబాద్ డివిజన్ ఆర్డీవోగా కడం సురేష్‌ను ,నాగర్‌కర్నూల్ డివిజన్ ఆర్డీవోగా, కరీంనగర్ (ఎల్.ఏ.)లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధు లు నిర్వహిస్తున్న పి. సదానందం ను,హన్మకొండ జిల్లా వరంగల్ (ఎల్.ఏ.) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో పి.ఏ.టు స్పెషల్ కలెక్టర్‌గా, గద్వాల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టం్‌గా విధులు నిర్వహిస్తున్న దారు రు సుబ్రమణ్యంను,అచ్చంపేట్ డివిజన్ ఆర్డీవోగా,చౌటుప్పల్ డివిజన్ ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న కె.ఎం.వి. జగన్నాథరావును, భువన గిరి యాదాద్రి (ఎల్.ఏ.)యూ నిట్- 2లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, వరంగల్-హన్మకొండ జిల్లా స్పెషల్ కెలక్టర్ కార్యాలయంలో పి.ఏ.టు స్పెషల్ కలెక్టర్‌గా విధులు నిర్వహి స్తున్న ఎస్.కిరణ్ ప్రకాష్‌ను, కరీంనగర్ (ఎల్.ఏ.) స్పెషల్ డిప్యూటీ కలెక్ట ర్‌గా, గోదావరిఖని ఎస్.సి.సి.ఎల్. ఎల్.ఏ. యూనిట్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి. జయశ్రీని,భువనగిరి యాదాద్రి యూనిట్-1 (ఎల్.ఏ.) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, నాగర్‌క ర్నూల్ ఎంజికెఎల్ఐలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహి స్తున్న పి. రాంరెడ్డిని, మహబూబ్‌నగర్ జిల్లా పి.ఏ.టు స్పెషల్ కలెక్టర్‌గా, నిజామాబాద్ యూనిట్-2 ఏన్‌ఐఎంజడ్ ప్రాజెక్టులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహి స్తున్న కె. మహిపాల్‌ను, హైదరాబాద్ జిల్లా ఎస్.డి.సి .(యుఎల్‌సి)కి బదిలీ చేశారు. జహీరాబాద్ ఎన్.ఐ.ఎం. జడ్ (ఎల్.ఏ.)విభాగంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహి స్తున్న ఆర్.వి. రాధాబాయిని,సిరిసిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ,హై దరా బాద్ జిల్లా



ఎస్.డి.సి. (యు.ఎల్. సి.)లో విధులు నిర్వహిస్తున్న ఆర్. వేణు మాధవరావును,సూర్యాపేట్ డివిజన్ ఆర్డీవోగా, భువనగిరి యాదా ద్రి జిల్లా ఎస్.డి.సి. (ఎల్.ఏ.)లో విధులు నిర్వహిస్తున్న వి. శేఖర్‌రెడ్డిని, చౌటుప్పల్ డివిజన్ ఆర్డీవోగా, మహబూబ్‌నగర్ యూనిట్-2 (ఎల్.ఏ.) ఎస్.డి.సి.లో విధులు నిర్వహిస్తున్న కె. జ్యోతిని తార్నాక ఐ.అండ్ సిఏడి ఎస్.ఆర్. ఎస్.పి.లో పి.ఏ.టు స్పెషల్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఇదిలా ఉండగా, సంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎం. నగేష్‌ను,ప్రభుత్వ రెవెన్యూ సర్వీసెస్-1కు బదిలీ చేశారు. అదేవిధంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిం చిన ఎస్. తిరుపతిరావు, సిహెచ్. శ్రీనివాసులు,పి. యాదిరెడ్డి,కె. వీరబ్రహ్మా చారిని,డిప్యూటీ కలెక్టర్లు ఆర్. శిరీషా,డి. శ్రీనివాస్‌రెడ్డి,కె. గోపిరాం,కె. మాధవి, కె. అనిల్‌కుమార్,ఎన్.గాయత్రిలను ప్రభుత్వ రెవెన్యూ సర్వీసెస్-1 శాఖలో రిపోర్టు చేయాలని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్ జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం

**ఫౌండర్ చైర్మన్ భిక్షపతి యాదవ్**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బండారి లేఅవుట్ లోని 9 బి పార్క్ బ్యాక్ గేట్ సమీపంలో, రోడ్ నెంబర్ 10ఏ లో దారి పక్కన అపార్ట్మెంట్ వాసులు చెత్తాచెదారం వేస్తున్నారని ఉద్దేశంతో ఆయా ప్రదేశాలలో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ఈ బెంచీలను ఏర్పాటు చేయడం ద్వారా పరిసరాలలో చెత్త వేయడాన్ని నిర్మూలించడంతో పాటుగా పరిసరాల పరిశుభ్రతకు దోహదపడుతుందని అన్నారు. పార్కుకు వచ్చే వారితో పాటుగా అపార్ట్మెంట్ లోని పెద్దవారు సాయంత్రం పూట వచ్చి ఆహ్లాదంగా కూర్చోవడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అలాగే ఈ బెంచీలు వేయడానికి సహాయాన్ని అందజేసిన ధనంజయ్, కృష్ణ చైతన్యలకు లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ తరవున కృతజ్ఞతలు తెలియజేశారు.

## కృష్ణానదీ జలాలపై తెలంగాణ హక్కుల కోసం బీఆర్ఎస్ పోరుబాట



దుండిగల్ మేజర్ న్యూస్ : ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాలపై ఉన్న హక్కులను కేంద్రానికి ధారాదత్తం చేసిన వైఖరిని నిరసిస్తూ.. మరోసారి కేసీఆర్ ఉద్యమ బాట పడుతున్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యలయం నుండి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారీ బహిరంగ సభకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ ఆదేశాల మేరకు భారీ కాన్వాయ్ తో నల్గొండ సభకు తరలి వెళ్లిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీశ్రేణులు.

**IN THE COURT OF HON'BLE 1 JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL METROPOLITON MAGISTRATE RANGA REDDY DISTRICT, AT HAYATHNAGAR**

O.S. No. 78 of 2024

Between:
Sri. N.Madhavulu and Others ….. Plaintiffs.

AND

The Tahasildar,
Hayathnagar Mandal and another. ……… Defendants.

To,
All concerned.

NOTICE

All the concerned are put to notice that the above named Plaintiffs have filed the above suit in the above court, seeking to declare their status as legal heirs of Late. Sri.N.Narahari. The said suit is posted to 04-03-2024. Anybody having any objection or claim in this regard, may appear before the above court on the said day at 10.30 A.M., either in person or through his counsel and represent the same, failing which the matter will be decided as per law.

SUIT SCHEDULE PROPERTY

All that premises bearing plot No. plot No. 45, admeasuring 317 Sq. Yds. Equivalent to 265.04 Sq. Mts., in survey No. 208 and 209, situated at Bagh Hayathnagar, Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by the following boundaries: North : Neighbour's land. South : Plot No.46.East :Plot No.51. West : 25'Ft Wide

Hence this Notice

// By Order Of The Court //
**V.Swapna** (ADVOCATE)
Cell.8919029559

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD**

O.S. No.428 of 2024

Between:
1) Smt. VanamalaRukmini W/o.VanamalaGovardhanYadagiri,
2) Ms. VanamalaJayasudha, D/o. VanamalaGovardhanYadagiri,
3) Ms. VanamalaMadhuri D/o. VanamalaGovardhanYadagiri,
4) Ms. VanamalaGeethanjali, D/o. VanamalaGovardhanYadagiri,
All R/o. Flat No. 201, Block 4, Green Terraces, Road No. 2, Anand Nagar, Nagole, Hyderabad-68 …Plaintiffs

A N D

1. Sri. V.C. Raghuram
2. All concerned …Defendants

To
All Concerned.

Take notice that above Plaintiffsfiled the Declaration Suit to declare themselves as legal heirs of Late Vanamala Govardhan Yadagiriand the said case is posted to 28-02-2024for objections if any from all concerned and for appearance at 10:30am before the Hon'bleCourt. On failure to appear on said date and time the case will be decided treating there are no objections for reliefs prayed.

(By order of the Court)
**K.HARIHAR BABU**
Advocate
Cell No.9849483227

# చలో నల్లగొండ సభకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత ఆధ్వర్యంలో భారీ ఎత్తున కదలిన పార్టీ శ్రేణులు





సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ :కృష్ణా జలాల పరిరక్షణ కోసం నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మంగళవారం నిర్వహించిన చలో నల్లగొండ బహిరంగ సభకు కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే లాస్యనందిత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కార్ఖానాలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే లాస్యనందిత నేతృత్వంలో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు కదం తొక్కారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్యనందిత మాట్లాడుతూ సాగర్ ఎడమ కాల్వ కింద పంటలను ఎండబెట్టి, కృష్ణా జలాల పంపిణీని కేంద్రానికి అప్పగించిన పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ధ్వజమెత్తారు. తెలంగాణాలో కేసీఆర్ బీడు భూములను సస్యశ్యామలం చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పంట భూములను బీడుగా మారుస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంతో తెలంగాణ రాష్ట్రం కాల్వల నుంచి సాగర్ నీరు విడుదల చేయాలన్నా, నిలిపివేయాలన్నా, విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నా కేంద్రం అనుమతి తీసుకోవాలని, ప్రజలు గెలిపించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం ఇది అన్నారు. ఆయకట్టు రైతులు కాంగ్రెస్ తీరు పై ఆగ్రహంగా ఉన్నారని, రైతులకు నీరు ఇప్పించేందుకు ఉద్యమ నాయకుడు కేసీఆర్ నడుము బిగించారని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నివేదిత, టీఎన్ శ్రీనివాస్, సంతోష్, కుమార్, తేజీవాల్, కేబీ శంకర్రావు, దీననాథ్, మురళీయాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మొట్టమొదటి స్టెమ్ సెల్స్- రీజెనరేటివ్ రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్ ప్రారంభం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న షబ్బీర్ అలీ





హైదరాబాద్, మేజర్ న్యూస్: స్టెమ్ సెల్స్- రీజెనరేటివ్, రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటి ఏకైక పునరుత్పత్తి ఔషధ సదుపాయంగా సగర్వంగా ప్రకటించింది. మంగళవారం టోలిచౌకిలో ఈ పరిశోధనశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎస్సీ, ఎస్టీ, ఓబీసి మైనార్టీ సంక్షేమ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సిస్టిక్ ఫైబ్రోసిస్,మస్కులర్ డిస్ట్రోఫీ వంటి జన్యుపరమైన రుగ్మతలకు చికిత్స చేయడానికి మార్గం సుగమం చేస్తుందని షబ్బీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వైద్య శాస్త్రాన్ని అభివృద్ధి చేయడం లో రోగి ఫలితాలను మెరుగుపరచడంలో ఇటువంటి కార్యక్రమాల యొక్క ప్రాముఖ్యతను చెబుతూ, ఈ ప్రాంతంలోని ఆరోగ్య సంరక్షణపై స్టెమ్ సెల్స్- రీజెనరేటివ్, రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్, యొక్క పరివర్తన ప్రభావం గురించి తన ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. స్టెమ్ సెల్స్- రీజెనరేటివ్, రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్. ప్రతి రోగి యొక్క ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వ్యక్తి గతీకరించిన చికిత్సలను అందిస్తూ,పునర్ఉత్పత్తి వైద్యంలో మార్గనిర్దేశం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రత్యేక నిపుణుల బృందం, శ్రేష్ఠతకు నిబద్ధతతో,ల్యాబ్ ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను పునర్నిర్వచించటానికి అవసరమైన వారికి ఆశను కలిగించడానికి కృషి చేస్తుందని తెలిపారు. యుఎస్ కన్సల్టెన్సీ ఆఫ్ అప్లైడ్ రీసెర్చ్,చికాగో, యుఎస్ఏ,స్టెమ్ సెల్స్-రీజెనరేటివ్ ,రీసెర్చ్ ల్యాబ్స్ ఇంక్తో సహకార ప్రయత్నాల కింద అత్యాధునిక సౌకర్యాలు,అత్యాధునిక సాంకేతికత లను కలిగి ఉంది. అసాధారణమైన సంరక్షణను అందించాల నే నిబద్ధతతో,స్టెమ్ సెల్ థెరపీ ద్వారా వైద్య చికిత్సలను విప్లవాత్మకంగా మార్చాలని ల్యాబ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రారంభోత్సవానికి ముందు నగరంలో మొదటి అంతర్జాతీయ స్టెమ్ సెల్ కాన్ఫరెన్స్ జరిగింది. హైదరాబాద్లో జరిగిన ఈ సదస్సులో యుఎస్ఏ, మిడిల్ ఈస్ట్, సౌదీ అరేబియా, వియత్నాం నుండి జాతీయ అంతర్జాతీయ వక్తల బృందం పాల్గొంది. వారిలో సౌదీ అరేబియాకు చెందిన సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ ప్రొఫెసర్. సాదత్ అల్ అలీ, స్టెమ్ సెల్ థెరపీలో తన పనికి ప్రసిద్ధి చెందారు., వివిధ ఆర్థోపెడిక్,న్యూరోలాజికల్ వ్యాధులలో స్టెమ్ సెల్ థెరపీ యొక్క ప్రయోజనాలను తెలిపారు. నయం చేయలేని వ్యాధుల చికిత్సలో స్టెమ్ సెల్ థెరపీ యొక్క అనేక ప్రయోజనాలను డాక్టర్ అలీ వ్యాఖ్యానించారు. హాజరైన ఇతర అధ్యాపకులు ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. డయాబెటిస్ మెల్లిటస్ను తిప్పికొట్టడంలో స్టెమ్ సెల్ థెరపీ పాత్రను వియత్నాం నుండి డాక్టర్ లిపి సింగ్, ప్రొఫెసర్ లీమ్ సమర్పించారు. ఐవిఎఫ్ వినియోగంలో మెసెన్చైమల్ స్ట్రోమల్ సెల్స్ పాత్రను ప్రపంచానికి బాగా తెలిసిన ఐవిఎఫ్ కన్సల్టెంట్లలో ఒకరైన ప్రొఫెసర్ హైఫా అల్టర్కీ హైలైట్ చేశారు. ప్రొఫెసర్ అలీమ్ అహ్మద్ ఖాన్ కాలేయం యొక్క సిర్రోసిస్పై వారి అద్భుతమైన పనిని ప్రదర్శించారు. ఇతర అధ్యాపకులు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రిషికేశ్, కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ, లక్నో జియోస్టార్ ఇంక్,అహ్మదాబాద్ ల నుండి విచ్చేశారు. సదస్సుకు హాజరైన యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహ్మద్ ఏజాజ్ ఉద్దీన్ స్టెమ్ సెల్ థెరపీ, రీజెనరేటివ్ మెడిసిన్ యొక్క ఆశాజనక సామర్థ్యాన్ని వివరించారు. మెరుగైన రోగి ఫలితాల కోసం ఈ రంగాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ సదస్సు హైదరాబాద్లో తొలిసారిగా ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించిందని ఆయన పేర్కొన్నారు.మోకాలి యొక్క ఆస్టియో ఆర్థరైటిస్, అల్జీమర్స్ వ్యాధి, మల్టిపుల్ స్క్లెరోసిస్, డయాబెటిస్ మెల్లిటస్తో సహా వివిధ బలహీనపరిచే వ్యాధుల చికిత్సలో స్టెమ్ సెల్ థెరపీ అపారమైన వాగ్దానాన్ని కలిగి ఉంది. విశేషమైన పునరుత్పత్తి సామర్థ్యాలను ప్రభావితం చేస్తూ, కణజాల పునరుత్పత్తి, నరాల వ్యాధి చికిత్స, ఔషధ అభివృద్ధిలో ల్యాబ్ మార్గదర్శకు లను వివరించారు. స్టెమ్ సెల్ థెరపీ యొక్క గుర్తించదగిన అనువర్తనాలు వృద్ధాప్య ప్రక్రియను తిప్పికొట్టడానికి, జన్యుపరమైన రుగ్మతలను పరిష్కరించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. వృద్ధాప్య లేదా దెబ్బతిన్న కణాలను తిరిగి నింపడంలో మూలకణాల యొక్క తీవ్ర ప్రభావాన్ని ప్రాథమిక పరిశోధన సూచిస్తుంది. ఆరోగ్యకరమైన సుదీర్ఘ జీవితాల కోసం ఆశను అందిస్తుంది. అదనంగా,లోపాలను సరి చేయడానికి మూల కణాలను జన్యుపరంగా సవరించవచ్చు అని అన్నారు.



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ నుండి నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులుముఠా జై సింహాగారి కలిసి బయలుదేరారు. – ముషీరాబాద్ మేజర్ న్యూస్

# రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ ఓల్డ్ విలేజ్ కటికోని కుంట ఇంటర్నల్ నూతనంగా రూ.20 లక్షల జిహెచ్ఎంసి నిధులతో చేపడుతున్న సి.సి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో మరియు బస్తి వాసులతో కలిసి పరిశీలించిన బిజెపి కార్పోరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు లెవల్ మరియు వాల్ టు వాల్ సీసీ రోడ్డు వేయాలని, నాణ్యతతో కూడిన రోడ్లు, నిరంతర పర్యవేక్షణతో డ్రైనేజీలు, నూతన వసతులతో డివిజన్ ను ఎంతగానో అభివృద్ధి చేసుకోగలిగా మని అన్నారు. సీసీ రోడ్ నిర్మాణ పనులు నాణ్యత పరిమాణాలలో రాజీ పడకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ కు సూచించారు.హరిజన బస్తి లో వాటర్ పొల్యూషన్ ఉండడంతో స్థానిక బస్తీ ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులు సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి సమస్యని పరిష్కరించడం జరిగింది,అలాగే పాడైపోయిన మ్యాన్హోల్స్ వల్ల కలుషిత నీరు వస్తుందని గుర్తించి వెంటనే వాటికి మరమ్మతులు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి అధికారులు ఏ.ఈ సురేష్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి డీ.జీ.ఎం సరిత, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, జిహెచ్ఎంసి ఎస్.ఎఫ్.ఏ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు గూడూరు అవినాష్ రెడ్డి,రాంపురం శ్రీనివాస్, పాశం శ్రీశైలం, గాజుల శేఖర్, భాను క రమేష్, రాజేష్, అంజి, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మన నీళ్ళు మనకే కావాలి : ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :మన నీళ్లు మన ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతిలోనే ఉండాలని మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ అన్నారు. మంగళవారం చలో నల్గొండ సభకు ఆర్కే పురం డివిజన్ నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జల హక్కుల కోసం జంగు సైరన్ నల్గొండలో లేపామని తెలిపారు. నీటి హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం వద్ద మోకరిల్లిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కృష్ణ నదిపై ఒక్క ప్రాజెక్టు కట్టేందుకు 40 ఏళ్లు పట్టిందని అన్నారు. కే ఆర్ ఎం బి అప్ప చెప్పడం అంటే తెలంగాణ నీటిని కోల్పోవడమేనని అన్నారు. డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాజిద్, డివిజన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహిద్,మంత్రి రవీందర్రావు, వెంకటేష్ గౌడ్, శ్రీరాములు, పెంబర్తి శ్రీనివాస్, బాలు శ్రీ, అనురాధ, మాధవి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# కొంకణి యూత్ లిటరరీ ఫెస్టివల్‌కు 'మెర్సీ'కి ఆహ్వానం




ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్న్యూస్ : ఈనెల 17-18న 23వ కొంకణి యూత్ లిటరరీ ఫెస్టివల్‌కు కేంద్రసాహిత్యఅకాడమీ పురస్కారగ్రహీత మెర్సీ మార్గరేటను ఫెస్టివల్ నిర్వాహకులు ఆహ్వానించారు.'వీఎంఎస్ కాలేజీ ఆఫ్‌లా' లో ఈ వేడుక ఉంటుంది.కొంకణి సాహిత్యవైభవాన్ని యువ ఔత్సాహిక సాహితీప్రియులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ఈమేరకు కాలేజీ ప్రిన్సిపాల్ డా.జి.షబ్బీర్ అలీ ఓ ఆహ్వాన పత్రికను మెర్సీకి పంపారు.తనకు కొంకణి యూత ఫెస్టివల్‌కు ముఖ్యఅతిథిగా ఆహ్వానం రావడం పట్ల కవయిత్రి మెర్సీమార్గరేట్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

# సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం : హనుమంత్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమాజానికి తమ వంతు సేవ చేయాలన్న తలంపు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 22వ డివిజన్ కు చెందిన మేడా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా 22వ డివిజన్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు పుస్తకాలు, స్టేషనరీ ఐటమ్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్కూల్ పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసి, విద్యా వాలంటరీలకు తన వంతు బాధ్యతగా నెలవారి జీతం ప్రకటించిన మేడా శ్రీనివాస్ ను అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించిన రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని సుశీల్వాడి బస్తీలో కలుషిత త్రాగునీటి సమస్యను మంగళవారం హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ పరిష్కరించారు. బస్తీ వాసులు గత కొన్ని రోజులుగా డ్రైనేజ్ వాటర్ తో కలిసిన త్రాగునీరు వస్తుందని కార్పొరేటర్ కు సమాచారం అందించారు. ఈ మేరకు రామన్ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి నీటిని పరిశీలించారు. వెంటనే జలమండలి మేనేజర్ మహేందర్ రెడ్డి కి ఫోన్ చేసి ఘటనా స్థలికి రప్పించారు. సమస్య తీవ్రతను పరిశీలించిన మేనేజర్ సీవరేజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో మాట్లాడి సీవరేజ్ క్లీనింగ్ వాహనాన్ని తెప్పించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతూ ... డ్రైనేజ్ పైప్ లైన్ డామేజ్ కావడంతో వాటర్ లైన్ తో కలిసిపోయి తాగునీరు కలుషిత అవుతుందని తెలిపారు. వెంటనే పాత లైన్లను మార్చి కొత్తవి ఏర్పాటు చేయాలని మేనేజర్ కు సూచించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ సహాయంతో డివిజన్లో పలు రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీటి లైన్లను మారుస్తున్నామని తెలిపారు. త్వరలో డివిజన్లో కలుషిత నీటికి ఆస్కారం ఉండదని అన్నారు. సమాచారం అందిన వెంటనే స్పందించిన కార్పొరేటర్ కు బస్తీ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# చలో నల్గొండ సభకు తరలి వెళ్లిన హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ నాయకులు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందజు సత్యం చారి, మాజీ కార్పొరేటర్ పద్మనాయక్ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.

# ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో బిజెపి కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ హైదరాబాదు సమితి ఆధ్వర్యంలో మత సామరస్యాన్ని నెలకొల్పిన చత్రపతి శివాజీ మహారాజ్ నీ స్మరించుకొని ఆయన ఆశయాలు, లక్ష్యాల కోసమే పోరాడుదమని అనే అంశం పైన మంగళవారం ఏఐటీయూసీ (కామ్రేడ్ సత్యనారాయణ రెడ్డి భవన్) రాష్ట్ర కార్యాలయంలో సెమినార్ ను నిర్వహించారు. సిపిఐ హైదరాబాద్ సమితి కార్యదర్శి ఛాయాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో ముఖ్య వక్త గా పూలే - అంబేద్కర్ సెంటర్ ఫర్ ఫిలాసాఫీకల్ మరియుఇంగ్లీష్ ట్రైనింగ్ డైరెక్టర్ డాక్టర్ బాల బోయిన సుదర్శన్ పాల్గొని మాట్లాడారు. మహారాష్ట్రలో 17వ శతాబ్దంలో ఉన్న వైదిక,బ్రాహ్మణీయ ఆధిపత్య కులాలు మాత్రమే రాజ్యాన్ని పరిపాలించాలి ,శూద్రులు రాజ్యాన్ని పరిపాలించడానికి వీలు లేదు అనే సంస్కృఎతి ఉండేదన్నారు. దీనిని ధిక్కరిస్తూ, పిష్వాలకు వ్యతిరేకంగా మహారాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన శూద్ర కులాల, కార్మిక వర్గం ప్రజల ప్రతినిధి చత్రపతి శివాజీ అని ఆయన అన్నారు. భారతదేశానికి స్వతంత్రం సిద్ధించక ముందు సిద్ధించిన తర్వాత కొంతమంది బ్రాహ్మణీయ భావజాలం కలిగిన రాజకీయ నాయకులు, పార్టీలు శివాజీని హిందూ ధర్మాన్ని, మతాన్ని ముస్లిం రాజుల నుంచి కాపాడిన వ్యక్తిగా ముస్లిం వ్యతిరేకిగా చరిత్రను వక్రీకరించారని ఆయన వాపోయారు. చత్రపతి సైన్యంలో 3 వంతులలో ఒక వంతు ముస్లింలు ఒక వంతు శూద్రులు ఒక వంతు అంటరాని వాళ్ళు ఉండేవారని చెప్పారు. శివాజీ అన్ని మతాలకు అన్ని కులాలకు సమానమైన ప్రాధాన్యం ఇచ్చేవారు అని దానిని అందరు గుర్తించాలని అన్నారు. అదేవిధంగా శివాజీ తన రాజ్యంలో రైతుల సంక్షేమం కోసం కార్మికుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు, సంక్షేమ విధానాలను తీసుకువచ్చి దున్నేవాడిదే భూమి అని భూమిని పంచిన చరిత్ర కూడా ఆయనకు ఉందని తెలిపారు. కానీ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత శివాజీని కొన్ని రాజకీయ పార్టీలు ఉదాహరణకు బిజెపి, ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ మత సంస్థలు ప్రజల ఓట్లు కొల్లగొట్టడానికి తప్పుడు సూత్రీకరణలు చేస్తున్నారని, దానిని ప్రజలు గమనించాలని గుర్తు చేశారు.అదేవిధంగా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గోవిందా పన్సర్ లాంటి మహనీయులు శివాజీ వాస్తవ చరిత్రను తీసుకువచ్చే ప్రయత్నం చేశారని అన్నారు. దీనిని ప్రజలు తెలుసుకొని, చత్రపతి శివాజీ లక్ష్యాలు అయినటువంటి, శూద్ర కులాలకు రాజ్యాధికారం, రైతుల, కార్మికుల సంక్షేమం కోసమే ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శివాజీ గురించి మతతత్వ సంస్థలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని, దేశవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న కార్మికుల కర్షకుల రైతుల సమస్యల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నళిని, నేర్లకంటి శ్రీకాంత్ ,కాంపల్లి శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు చెట్టు కింద శ్రీనివాస్ మహమూద్, సక్రి , ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రాజమౌళి ,డి హెచ్ పి ఎస్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు రాజ్ కుమార్, జేరీపోతుల కుమార్, ఆటో యూనియన్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు కొమురెల్లి బాబు, జంగయ్య, సిపిఐ మలక్ పేట్ కన్వీనర్ నజీబ్ , ఏ ఎస్ ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనెల్లి , హైదరాబాద్ అధ్యక్షులు చైతన్య ,సిపిఐ నాయకులు నర్సింగ్,సురేందర్, ఏఐవైఎఫ్ నాయకులు మాజిద్, విద్యార్థి నాయకులు కళ్యాణ్,అనిల్,అరుణ్ , నిజాం కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చేస్తున్న పోరుబాటకు సంఘీభావం



దుందిగల్ మేజర్ న్యూస్ : కేసీఆర్ చేస్తున్న పోరుబాటకు సంఘీభావం ప్రకటించేందుకు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కధం తొక్కారని, అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారిగా జరుగుతున్న భారీ బహిరంగ సభ కావడం.. ఇదే సమయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతుండడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తున్నదని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యలయం నుండి తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన భారీ బహిరంగ సభకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ ఆదేశాల మేరకు భారీ కాన్వాయ్ తో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీశ్రేణులతో కలిసి నల్గొండ సభకు తరలి వెళ్లారు.

## రచయిత లేకుంటే కళలకు విలేవలేదు - చిట్టెన్ రాజు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 30వార్షికోత్సవం త్యాగరాయ గానసభ లో జరిగింది.వంగూరి చిట్టెన్ రాజు పద్మ శ్రీ ఇనాక్ నటుడు తనికెళ్ళ భరణి ఓలేటి పార్వతీశం అతిధులుగా పాల్గొన్నారు.శ్రీదేవి మురళీధర్ అనువాద రచన - స్వయం సిద్ధ పుస్తకాన్ని తనికెళ్ళ ఆవిష్కరించారు. డయాస్పోరా - తెలుగు కథానిక 17వ సంకలనాన్ని ఓలేటి ఆవిష్కరించారు కార్యక్రమాన్ని వంశీ రామ రాజు సమన్వయం చేశారు.రచయిత లేకపోతే కళలకు విలువ లేదని చిట్టెన్ రాజు పేర్కొన్నారు.సాహిత్యానికి పెద్దపీట వేస్తూ ఈ సంస్థను 1994 లో ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు

# కృష్ణా నదీ జలాల విషయంలో ప్రజల పక్షాన పోరుబాట

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నాడు తెలంగాణ హక్కుల సాధనకు ఉద్యమించి.. స్వరాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ, నేడు మరోసారి ప్రజల పక్షాన పోరుబాట పడుతున్నదని, కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణ హక్కులను కేంద్రానికి ధారాదత్తం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చలో నల్లగొండ పేరిట మంగళవారం నల్లగొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నదని, కృష్ణా పరీవాహక ప్రాంత రైతులకు జరిగే అన్యాయాన్ని వివరించి.. రాష్ట్ర హకులను కాపాడుకునే లక్ష్యంతో ఈ సభ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుండి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో నల్గొండ పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి బయలు దేరిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, 12వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, భారీగా బయలుదేరడం జరిగింది.

# భారతదేశం అంతటా క్లీన్ అండ్ సేఫ్ డ్రింకింగ్ వాటర్



## అధునాతన కాపర్ ఫిల్ట్రేషన్ సిస్టమ్ను ప్రారంభించిన డ్రింక్ ప్రైమ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో స్మార్ట్ వాటర్ ప్యూరిఫికేషన్లో ఆవిష్కరణలో ముందంజ లో ఉన్న డ్రింక్ ప్రైమ్, సగర్వంగా తన తాజా ఉత్పత్తి అర్ ఓ+యూవి+ కాపర్ ఫిల్ట్రేషన్ సిస్టమ్ అప్గ్రేడ్ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా డ్రింక్ప్రైమ్ కో-ఫౌండర్, సీఈవో విజయేందర్ రెడ్డి ముత్యాల మాట్లాడుతూ ..అందరికీ సురక్షితమైన తాగునీటికి హామీ ఇస్తుందన్నారు. మేము మా ఉత్పత్తిని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సవరించాలని అర్థం అయితే ,మా సబ్స్క్రైబర్లకు సున్నా అదనపు ఖర్చుతో చేయడానికి ఒక మార్గాన్ని కనుగొంటాం అన్నారు. డ్రింక్ప్రైమ్ వాటర్ ప్యూరిఫైయర్ కాపర్తో మెరుగుపరచబడిన అధునాతన సాంకేతికతలను మిళితం చేయడం తోపాటు రుచిని పెంపొందించే అంశంతో పాటు చందాదారు లందరికీ సంపూర్ణంగా శుద్ధిచేయబడిన నీటిని అందేలా చేస్తుందని తెలిపారు. మల్టీస్టేజ్ ఫిల్టర్తో కూడిన వాటర్ ప్యూరిఫైయర్ రూ.333 తో ప్రారంభమయ్యే ప్లాన్లతో సబ్స్క్రిప్షన్పై అందుబాటులో ఉంది. మీరు ఉచిత డెలివరీ, ఇన్స్టాలేషన్,జీవితకాల నిర్వహణ,ఫిల్టర్ మార్పులు, రీలొకేషన్ సదుపాయం పొందుతారు.

ఈ అత్యాధునిక సాంకేతికత రివర్స్ ఆస్మాసిస్, అల్ట్రా వాయిలెట్ శుద్ధీకరణను సజావుగా అనుసంధానిస్తుంది. కాపర్ ఫిల్టర్ ఆరోగ్య ప్రయోజనాల ద్వారా మెరుగుపరచబడింది.నీటి భద్రత,వెల్నెస్ గురించి పెరుగుతున్నఆందోళన లను పరిష్కరిస్తూ, డ్రింక్ప్రైమ్ అధునాతన వడపోత వ్యవస్థ బెంగళూరు, ఢిల్లీ, ఫరీదాబాద్, ఘజియాబాద్, గుర్గావ్, హైదరాబాద్, నోయిడా నివాసితులకు స్వచ్ఛమైన,సురక్షితమైన ఆరోగ్యకరమైన తాగునీటి కోసం సమగ్ర పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. వడపోత ప్రక్రియలో కాపర్ ఫిల్టర్ని ఏకీకృఎతం చేయడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. రుచిని పెంచుతూ వాపును తగ్గిస్తుంది. రాగి యొక్క యాంటీమైక్రోబయల్ లక్షణాలు నీటిని ప్రభావవంతంగా శుద్ధి చేస్తాయి,మొత్తం శ్రేయస్సును నిర్ధారిస్తాయి. డ్రింక్ ప్రైమ్ వడపోత వ్యవస్థ దశలవారీగా పనిచేస్తుంది, మలినాలను, భారీ లోహాలను తొలగిస్తుంది. మా సరికొత్త ఉత్పత్తిని ఆవిష్కరించడం మాకు సంతోషంగా ఉంది. డ్రింక్ ప్రైమ్ అందరికి పరిశుభ్రమైన, సురక్షితమైన ఆరోగ్యకరమైన త్రాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఉంది. దీన్ని నిర్ధారించడానికి మేము ఏమైనా చేస్తామని మేము ఎప్పటినుంచో చెబుతూనే ఉన్నాం. కాపర్ ఫిల్టర్ తో కూడిన తాజా ఉత్పత్తి ప్రారంభం, దావాను ధృవీకరించింది. మేము మా సబ్స్క్రైబర్ల కోసం ఉత్తమమైన వాటిని అందించాలనుకుంటున్నట్లు తెలిపారు.

# అంతరంగాలు పద్య కావ్యం ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్:మహారాష్ట్ర ప్రభుత్వ తెలుగు పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు గండూరి లక్ష్మీనారాయణచే విరిచితమైన 'అంతరంగాలు' పద్య కావ్యము ఆవిష్కరణ కార్యక్రమం కర్మన్ ఘాట్, శుభం హెరిటేజ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు మాననీయ ఆచార్య మసన చెన్నప్ప పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీ శంకర్ ప్రముఖ అతిథిగా విచ్చేశారు. చెన్నప్ప పుస్తక పరిచయం చేస్తూ అనేక పద్యములు చదివి వినిపిస్తూ సమకాలీన సామాజిక ఆధ్యాత్మిక పద్యాంశాలు వివరిస్తూ ఛందోబద్ధ కవిత్వంలో అందరికీ అర్థమయ్యే విధంగా కవి గండూరి వారు రాశారని ప్రశంశిస్తూ ఈ పుస్తకాన్ని అందరూ చదువతగిందని అన్నారు. అదేవిధంగా గౌరీ శంకర్ కవి గండూరి కఠినమైన చందోబద్ధ పద్య సాహిత్యం ఎన్నుకొని తమ మనోభావాలను ప్రస్తుత సామాజిక రాజకీయ పరిస్థితుల గూర్చి నిక్కచ్చిగా వివరించారన్నారు. అతిథులుగా టీజీవో ఏ ప్రెసిడెంట్ గండూరి వెంకట్ మహారాష్ట్రలో తెలుగులో పద్య కవిత్వం రాయడం ప్రశంసనీయం అని అన్నారు. కార్పొరేషన్ తెలుగు స్కూల్స్ కోఆర్డినేటర్, హెడ్మాస్టర్ అంతరంగాల ముఖపృష్ట వేసిన ప్రముఖ చిత్రకారుడు గండూరి శ్రీనివాస్, ఈ పుస్తక పబ్లిషర్ స్ఫూర్తి టెక్నాలజీ ఎమ్. డి. గండూరి రమేష్, టిఎన్ఆర్ సీనియర్ సిటిజన్



అసోసియేషన్ ప్రతినిధి బాబురావు, జియాలజిస్ట్ జవహర్,సంగిశెట్టి లక్ష్మీ రిటైర్డ్ ఉపాధ్యాయురాలు, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ లైబ్రేరియన్ రమేష్ వచ్చారు. ఈ కార్యక్రమానికి వాక్యాతగా తన సమయస్ఫూర్తితో మనోరంజకంగా చక్కగా వివరించిన డాక్టర్ పామ్ మనోహర్ తన వాగ్దాటితో భాషాభిమానుల శ్రోతల మన్ననలు అందుకున్నారు.

# స్త్రీల అస్తిత్వ సమస్యలతోనే నా రచనలు

### ప్రముఖ కవి ,రచయిత్రి శీలా సుభద్రాదేవి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :,కులం, జెండర్ ఈ రెండు పడగల నీడ కింద నలిగిపోతూ స్త్రీలు తమ అస్తిత్వం కోసం పడే సంఘర్షణ తన రచనల్లో ఎక్కువగా కనిపిస్తుందని ప్రముఖ కవయిత్రి, రచయిత్ర శీలా సుభద్రా దేవి తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న ప్రఖ్యాత కవి రచయితల స్వీయ సాహిత్య, జీవిత విశేషాల ప్రసంగపరంపర 'నేను- నా రచనలు' కార్యక్రమంలో ఆమె మంగళవారం ప్రసంగించారు. కథా రచనతో సాహిత్య రంగంలో అడుగుపెట్టినా కవిత్వం పై మొగ్గు చూపానని, అయితే ఇతర ప్రక్రియలను అలక్ష్యం చేయలేదని చెప్పారు.పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ నేటి కవులు, రచయితలు ముందుతరం సృఎజన కారుల రచనల్ని చదివి, వారినుంచి స్ఫూర్తి పొంది ముందుకు సాగాలని సూచించారు. సుభద్రాదేవి రెండు కథా సంపుటాలను 11 కవితా సంపుటాలను వెలువరించారని, స్త్రీల సమస్యల చిత్రణకు ప్రాధాన్యమిచ్చారని అన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ శీలా సుభద్రాదేవి భర్త ప్రముఖ రచయిత, కవి శీలా వీర్రాజు తో పోటీపడి రచనలు చేస్తూ సాహిత్య వ్యక్తిత్వాన్ని కాపాడుకున్నారని తెలిపారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ.సిల్మానాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# నేడు ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ :బోయిన్ పల్లి బాపూజీనగర్ లోని ముత్యాలమ్మ దేవాలయం పునః నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో ఆలయ పునః ప్రారంభం, ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణంలో సికింద్రాబాద్ మహంకాళి ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ వేణుమాదవ శర్మ వేద పండితుల బృఎందం చేతులమీదుగా ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్, ఆలయ ప్రెసిడెంట్ దుర్గయ్యల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ శిఖర కలశ స్థాపన, హోమాలు, అమ్మవారికి అభిషేకాలు, ద్వారా పూజ, మంగళహారతి, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి బోయిన్పల్లి ప్రాంతానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేక పూజలో పాల్గొన్నారు. నేడు ఆలయంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం, అమ్మవారికి బోనాల సమర్పణ, యంత్ర ప్రతిష్ట, బలిహారం, పూర్ణాహుతి, అలంకారణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృఎపకు పాత్రులు కాగలరని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించలని వేద పండితులు వేణు మాధవ శర్మ తెలిపారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మెట్ కానిగూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 25,26,27 వ తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర ఆహ్వాన పత్రికను మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, పాక్స్ డైరెక్టర్ పరీశె శ్రీనివాస్ యాదవ్, సభ్యులు సత్యనారాయణ యాదవ్, గోపాల్ యాదవ్, బాలరాజ్ యాదవ్, మహేందర్ యాదవ్, భీమ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ 2024లో టాప్ స్కోరింగ్ సాధించిన రెసొనెన్స్ జూనియర్ కళాశాలలు, హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఈ రోజు విడుదలైన ఐఐటి, ఎన్ఐటిలలో ప్రవేశానికి సంబంధించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ తొలివిడత పరీక్ష ఫలితాలలో రెసొనెన్స్ జూనియర్ కళాశాలలు, హైదరాబాద్, విధ్యార్థులు అద్భుతమైన ప్రదర్శనతో చరిత్ర సృఎష్టించారు. ఐఐటి, ఎన్ఐటి, ఎన్ఇఐటి, మెడికల్ ప్రవేశ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకర్లను తయారు చేయడంలో రెసొనెన్స్ జాతీయస్థాయిలో ప్రసిద్ధి చెందిన ప్రీమియర్ ఇన్స్టిట్యూట్. రెసొనెన్స్ జూనియర్ కాలేజీలకు చెందిన విద్యార్థులు పరీక్షలో అత్యుత్తమ స్కోర్ సాధించారు. టాప్ స్కోర్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను వారి తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో మాదాపూర్‌లోని రెసొనెన్స్ జూనియర్ కళాశాలలో ఈ సందర్భంగా రెసొనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ డెరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన జేఈఈ పరీక్షలో రెసొనెన్స్ అద్భుత ఫలితాలను సాధించిందన్నారు. ఇది రెసొనెన్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ఒక అఖండ విజయం అని అన్నారు.రెసొనెన్స్ గురించి కోట రాజస్థాన్ నుండి 2001 సంవత్సరంలో మిస్టర్ ఆర్.కె.వర్మ ఐఐటి మద్రాస్‌చే స్థాపించబడిన అఖిల భారత సంస్థ రెసొనెన్స్. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన నాటి నుండి, రెసొనెన్స్ 150 కేంద్రాలతో 87 నగరాల్లో దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నది. రెసొనెన్స్ 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు శిక్షణను ఇచ్చింది మరియు ఇప్పటి వరకు 3,00,000+ ఐఐటి, ఎన్ఐటి మరియు మెడికల్ ర్యాంకర్లను తయారు చేసింది.



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతరకు వేళాయె...!!



కొంపల్లి మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జాతరకు వేళయింది. మంగళవారం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం నందు జరుగుతున్న జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే లు కేపీ.వివేకానంద, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం సీనియర్ నాయకులు డాక్టర్ భద్రారెడ్డిలు కలిసి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జాతర ఏర్పాట్లను పరిశీలించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట ప్రాంతంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మహిమలు అవురూపమని గత 53 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న జాతరను ఈ యేడు కూడా ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాబు గౌడ్, వెంకటేష్, మనోజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, సయ్యద్ సాజిద్, నర్సింగ్, పావులు గౌడ్, గిరిబాబు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, కమిటీ సభ్యులు పాపిరెడ్డి, రేగురి ప్రవీణ్ కుమార్ గుప్త, సమ్మయ్య యాదవ్, బండ అనిత మహేష్, మహేష్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలో నల్లగొండ సభకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కృష్ణా జలాల పరిరక్షణ కోసం నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మంగళవారం నిర్వహించే చలో నల్లగొండ బహిరంగ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు.కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్,దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ,ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, రోజాదేవి రంగరావు ,సింధు ఆదర్శ్ రెడ్డి,,మాజీ కార్పొరేటర్ సాయి బాబా,,బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి భారీ ర్యాలీతో బయలుదేరిన సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.తెలంగాణ రైతుల ప్రయోజనాలను గండి కొట్టే విధముగా కృష్ణా నది మీద ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను కేంద్రానికి దారాదత్తం చేస్తూ తెలంగాణా లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న విధానాలను మరియు కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ మాజీ సీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు భారీ వాహన శ్రేణి తో తరలి వెళ్ళమని ,కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు.. ఎంతకైనా పోరాడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్వాల్ బొల్లారం డివిజన్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

## అక్రమ నిర్మాణాలకు అధికారులే అండ దండనా..?



అల్వాల్ మేజర్ న్యూస్: అల్వాల్ బొల్లారం డివిజన్ పరిధిలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా ని బంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడు తున్నా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అనుమతి ఒకలా తీసుకుని మరోలా నిర్మా ణం చేపడుతున్నా, చర్యలు తీసుకోక పోగా, నిర్మాణ దారులతోనే కుమ్మక్కవుతున్నారు. చిన్న చిన్న బిల్డింగ్ లకు అనుమతులు లేవంటూ కూల్చి వేసే టౌన్ ప్లానింగ్ అధికారులు, బహుళ అంతస్థుల నిర్మాణాలపై ప్రేమ చూపుతూ, నామ మాత్రంగా ఇటుకలు తొలగిస్తుంటారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక్కడ అధికారులు మౌనం వహించడానికి కారణం కింది స్థాయిలో సెటిల్ మెంట్ పనులు చూసే 'చైన్ మెన్'లా..? మాత్రమేనన్నది బహిరంగ విషయమే. అనుమతులు లేకున్నా జీప్లస్4 , కమర్షియల్ నిర్మా ణం చేసినప్పటికీ మున్సిపాలిటీ అధికారు లు కేవలం నోటీసులు ఇచ్చి సరిపెడుతున్నా రంటే వీరికి నిర్మాణ దారు ల నుంచి చైన్ మెన్ లా ద్వారా భారీ మొత్తంలో ముడుపులు ముట్టడమే నని తెలుస్తోంది. తాము ఆడింది ఆట, పాడింది పాటగా చైన్ మేన్లు తమ ఇష్టాను సారంగా వ్యవహరిస్తు న్నారని బాధితులు తెలిపారు.అక్రమ నిర్మాణాలు నియంత్రిం చకుండా చైన్ మెన్ లు చెప్పిన మాటే వేదంలా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహారించడంతో జిహెచ్ఎంసికి రావాల్సిన ఆదాయం రాకుండా పోతుంది. జీహెచ్ ఎంసీ కి చైన్ మెన్ లతో కలిసి అధికారులు కుమ్మక్కై లక్ష లో దండుకుంటున్నారని బహిరం గంగానే ఆరోపణలు వినపడుతున్నాయి. ఇకనైనా అల్వాల్ సర్కిల్ లో పుట్ట గొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.(టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వివరణ కోరగా పర్మిషన్ లేని నిర్మాణాలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇంకా ఏమైనా మా దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాంబయ్య)

## డా.కేవీ దంపతులకు

# 'జీవీఆర్' ఘన సత్కారం

### 'హాస్యానందం'కార్టూన్ పోటీ విజేతలకు ఆత్మీయ సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి 73వ జన్మదినోత్సవ వేడుకలు త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు.'హాస్యానందం' సౌజన్యంతో గుదిబండి వెంకటరెడ్డి ప్రచురించిన 'ఎయిటీత్రీ ఫన్‌ట్యూన్స్' కార్టూన్ పోటీల సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా.కేవీ దంపతులను ఘనంగా సత్కరించారు. జస్టిస్.బి.శేషశయనారెడ్డి(ఏపీ హైకోర్టు పూర్వన్యాయమూర్తి), డా.చిల్లా రాజశేఖర్‌రెడ్డి,పి.రాము,లంక లక్ష్మీనారాయణ,పెద్దూరి వెంకటదాసు తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఎస్వీరమణ, క్రిప్,దయాకర్, కృష్ణ,బీవీఎస్‌ప్రసాద్,సుబ్రహ్మణ్యం,చక్రవర్తి,బసవేశ్వర్,శర్మ,త్రిపురాల సౌమ్య-విజేతలైన కార్టూనిస్టులను సత్కరించారు.జయదేవ్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.10మంది విజేతలకు ఒక్కొక్కరికి రూ.1000 నగదు పురస్కారం అందించి ఆత్మీయంగా సత్కరించారు.టీవీ శిరీష,ఎస్ఎస్ సాయిరోజ కిరణ్మయి,టీఎస్‌వీఎస్ నివేదిత-ల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.



తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి నల్లగొండలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు బస్సు లో బయలుదేరినారు. ఆయన వెంట,డివిజన్ కార్పొరేటర్లు ,మాజీ కార్పొరేటర్లు ,డివిజన్ ప్రెసిడెంట్లు ,నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**(మేజర్ న్యూస్, కాప్రా)**

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్‌ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మీషో వినియోగదారులను మోసం చేస్తున్న వారిపైన చర్యలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : భారత దేశవు అసలుసిసలైన మార్కెట్ ప్లేస్ మీషో. తమ వినియోగదారులను మోసగాళ్ళ నుండి కాపాడుటకు కట్టుబడి ఉన్నదనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు.. ఇటీవల కాలంలో మీషో బ్రాండు పేరును ఉపయోగిఒచుకును కొందరు తమ వినియోగదారులను మోసగిస్తున్న విషయం మీషో గమనించినది. తమ విశ్వసనీయ వినియోగదారులను మోస పోకుండా కాపాడుటకు, మోసాలకు పాల్పడుతున్న వారి కార్యకలాపములు వెలికితీసినది. కొందరు మీషో బ్రాండు పేరుతొ నకిలీ లాటరీ లెటర్లు సృాఎష్టించి, ఉచితంగా కారుతో సహా ఆకర్షణీయమైన వాటిని ఆఫర్ చేస్తున్నట్లు, వినియోగదారుల కష్టార్జితం దోచుకుంటున్న సంఘటనలు ఇటీవల చోటుచేసుకోవటం జరిగినది. తమ మోసపూరితమైన కార్యకలాపములు ద్వారా అమాయకులైన మీషో వినియోగదారులను మోసం చేస్తున్న వారిని కనుగొనుటకు మీషో సంస్థ పూర్తీ స్థాయిలో విచారణ చేపట్టినది. అలాటి మోసగాళ్ళ పైన మీషో రెండు ప్రాథమిక విచారణ నివేదికలు కోల్ కతా మరియు రాంచీ నగరాలలో దాఖలు చేయటం జరిగినది. ఇతర రాష్ట్రాలలోని ప్రదేశాలలో కూడ మోసగాళ్ళను కనుగొనుటకు సోదాలను నిర్వహిస్తున్నారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో విచారణ అనంతరం ముగ్గురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయటం జరిగినది. వారిలో ఒక బ్యాంకు అధికారి మరియు డెవలపర్ కూడ ఉన్నారు. ఇందుపైన తదుపరి విచారణ నిర్వహిస్తున్నారు. ఇదే విషయం స్థానిక డిజిటల్ వార్తాపత్రిక గణదేశ్ ప్రముఖంగా ప్రస్తావించినది. ఇదే విధంగా కోల్ కతా లోని ఉత్తర 24 పరగణాలు ప్రాంతంలో పోలీసులు దాడులు నిర్వహించి 20 జనవరి 2024 న మరో నలుగురు మోసగాళ్ళను నిర్బందించటం జరిగినది. ఈ మోసగాళ్ళను న్యాయస్థానం సమక్షంలో హాజరు పరచుటకు తగిన దర్యాప్తులు నిర్వహిస్తున్నారు. వినియోగదారుల భద్రతకు నిబద్ధతకు కట్టుబడి , గత సంవత్సరం గౌరవనీయ ఢిల్లీ హైకోర్టు వారిని కూడ మీషో ఆశ్రయించినది. మీషో బ్రాండ్ పేరును వినియోగించి, నకిలీ వెబ్సైట్లను సృాఎష్టించిన మోసగాళ్లపై శాశ్వతమైన నిషేధాన్ని కోరుతూ, అటువంటి నకిలీ వెబ్సైట్లను వెంటనే డీయాక్టివేట్ చేయాలని డొమైన్ నేమ్ రిజిస్ట్రార్లను న్యాయస్థానం ఆదేశించటం జరిగినది. అంతేకాక ఇలాటి మోసగాళ్ళపై తీవ్రమైన దర్యాప్తులను చేపట్టాలని, ఇలాటి వారికి చెందిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయాలని మరియు వారిపై శిక్షార్హమైన తగిన చర్యలను తీసుకోవలసినదిగా న్యాయస్థానం సైబర్ సెల్ వారిని ఆదేశించటం జరిగినది. మీషో తమ వినియోగదారుల విశ్వాసం భద్రతను కాపాడుటలో కట్టుబడి ఉంటుంది. అలాగే తమ వినియోగదారులకు ఆర్థిక నష్టం కలిగించు మోసపూరిత వ్యక్తులను గుర్తించటం మరియు వారిపైన చట్టపరమైన చర్యలు చేపట్టుటకు మీషో నిరంతరం కృాఎషి చేస్తుంది. మీషో వినియోగదారుల భద్రతా మరియు విశ్వాసం మాకు ముఖ్యం. మా వినియోగాదారులను మోసం చేస్తున్న మోసగాల్లా చర్యలకు మేము ఏ మాత్రం భయపడము. అలాటి వ్యక్తులు పైన వేగవంతంగా మరియు చట్టపరమైన చర్యలను మేము చేపడతాము. అందుకు మేము కోల్ కతా మరియు రాంచీ లలో చేపట్టిన చర్యలుప్రబల నిదర్శనం. మా వినియోగదారులను కాపాడుటకు మరియు ఇ–కామర్స్ వేదిక సమగ్రతను పరిరక్షించుటకు అవసరమైన అన్ని చర్యలను మీషో చేపడుతుంది. వినియోగదారు భద్రత పట్ల మా నిబద్ధతకు మీషో మా వినియోగదారులను రక్షించడానికి మరియు మా ప్లాట్ఫారమ్ యొక్క సమగ్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను అమలు చేయడం కొనసాగిస్తుంది సంస్థ జనరల్ కౌన్సిల్ – లోపాముద్ర రావు పేర్కొన్నారు.

# విధి వంచితురాలైన బాలికకు ఆపన్నహస్తం అందించిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ దినపత్రికలో విధి వంచితులైన ఓ బాలికకు సంబంధించిన వార్తను ప్రచురించిన వార్తకు టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ తక్షణమే స్పందించి, ఆ బాలికకు అండగా నిలిచి,తగిన ఆర్థిక సహాయం అందించేందుకు నడుంబిగించారు. అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్‌ద్వారా అనాథ బాలికలు అయిన కుమారి అక్షర,కుమారి కృషితకు చేరో రూ.10వేల చొప్పున నగదు ఆర్థిక సహాయంను అందజేశారు. ఆ ఇద్దరు బాలికలకు రానున్న రోజుల్లో ఉన్నత చదువులకోసం తాను ఎల్లప్పుడు ముందుంటానని,ఆ ఇద్దరు బాలికలకు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తాను భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు.

# హైదరాబాద్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఏంపిక అయిన వివేకానంద హైస్కూల్ విద్యార్థినులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో గుడిమల్కాపూర్ ఉషోదయ కాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ వివేకానంద హైస్కూల్‌లో 8వ,9వ తరగతి చదువుతున్న పలువురు విద్యార్ణినులు జట్టు టీమ్‌లో పాల్గొనేందుకు ఏంపిక అయ్యారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థినులు శ్రావణి,జి.జాహ్నవి,పద్మప్రియ,దాక్షాయిని,వి. జాహ్నవి,కుసుమ, శ్రావ్య,అక్షిత,డి. అక్షిత్‌లు త్వరలో జరిగే హైదరాబాద్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనేందుకు ఏంపిక అయినందుకు పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ రయీస ఫాతిమా,న్యూ ఏడ్యుకేషనల్ అకాడమి ట్రస్ట్ కోర్‌పోల్ అధ్యక్షులు రెష్మా రెడ్డిలు వారందరికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలిపారు.

# సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్. త్రైమాసికం మరియు తొమ్మిది నెలలలో అద్భుత లాభాల ఆర్జన

SALASAR
Building a stronger future

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇంజినీరింగ్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్స్లో సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ వన్ స్టాప్ సొల్యూషన్ ప్రొవైడర్ కంపెనీ రైల్వే మరియు పవర్ రంగాలకు టర్న్ కీ ఇపిసి సేవలను అందించడంలో నిమగ్నమై ఉంది మరియు టెలికాం టవర్ల రూపకల్పన మరియు తయారీలో కూడా నిమగ్నమై ఉంది. కంపెనీ 31 డిసెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఆదాయాలను ప్రకటించింది.కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం రూ. 26.2 శాతం పెరిగింది క్యు3 ఎఫ్ . వై 24 పనితీరుపై వ్యాఖ్యానిస్తూ, ఎస్టిఇఎల్ నిర్వహణ బృాఎందం ఇలా చెప్పింది,మా వ్యాపార పనితీరును పరిశీలిస్తే, ఈ త్రైమాసికంలో, మౌలిక సదుపాయాల పరిష్కారాలు మరియు ఇంజినీరింగ్ రంగంలో మా పెరుగుతున్న ఉనికిని ప్రతిబింబించేలా మేము మా ఆర్డర్ బుక్లో ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్ని జోడించాము. మేము తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టాంగెడ్కో) నుండి ముఖ్యమైన ఇపిసి కాంట్రాక్టును రూ. 3,640 మి. మా సమగ్రమైన పనిలో ఫీడర్ సెగ్రిగేషన్, హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, డబుల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ను వేరు చేయడం మరియు 33 కే.వి లైన్ల పెంపుదల వంటి సప్లై, ఎరక్షన్ మరియు ఇన్స్టాలేషన్తో సహా ఎండ్–టు–ఎండ్ ఇపిసి సొల్యూషన్ను అందించడం ఉంటుంది. ఈ ఆర్డర్ని భద్రపరచడం అనేది ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టను గెలవడానికి మా అంకితభావాన్ని ప్రతిబింబించడమే కాకుండా సంక్లిష్టమైన ఎలక్ట్రికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు ఎండ్–టు–ఎండ్ పరిష్కారాలను అందించే మా సామర్థ్యాన్ని కూడా నొక్కి చెబుతుంది. ఫలితంగా, మా ప్రావీణ్యం 31 డిసెంబర్ 2023 నాటికి మా ఆర్డర్ బుక్ని రూ.23,259 మిలియన్లకు బలోపేతం చేసింది.

# నేషనల్ సఫాయి కర్మచారి కమీషన్ చైర్మన్ ఎం.వేంకటేశన్‌ను సత్కరించిన సూపరింటెండెంట్ డా.బి.నాగేందర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నేషనల్ సఫాయి కర్మచారి కమీషన్ గౌరవ చైర్మన్ ఎం. వేంకటేశన్ మంగళవారం ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగేందర్ ప్రత్యేకంగా కమీషన్ చైర్మన్ ఏం. వేంకటేశన్‌కు ఘన స్వాగతం పలికి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌తోకల్సి కమీషన్ చైర్మన్ ఆసుపత్రిలో సఫాయి కర్మచారులు ఏదుర్కొంటున్న సమస్యలు అడిగితెలుసుకున్నారు. అంతేగాక వారి సంక్షేమానికి,తగిన వసతుల గురించి ప్రత్యేకంగా అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ ప్రత్యేకంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న సఫాయి కర్మచారులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించి,వారు ఏదుర్కొంటున్న సమస్యలనుకూడ అడిగినప్పుడు, వారు తాము ఏదుర్కొంటున్న సమస్యలను కమీషన్ చైర్మన్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్,సిఎస్ అడ్మిన్ ఆర్.ఎం.ఓ.డా. బి. శేషాద్రి,ఏడి నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రామానంద్ సాంప్రదాయం గురువు అయిన గురు శ్రీరామ్ నరేష్ ఆచార్యకు ఘన స్వాగతం



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః రామానంద్ వర్గానికి చెందిన జగత్ గురు శ్రీ రామ్ నరేష్ ఆచార్య నగరానికి మంగళవారం విచ్చేసిన సందర్భంగా ఆయనకు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిథేష్ జాగిర్దార్,స్వామి కమలేష్‌జీ మహరాజ్,హర్షానంద్ స్వర్జి స్వామి ఆత్మారాం స్వామి, సర్వేశ్వరానందజీ స్వామి,అంబికాస్వామిజీ,రాజేష్ భాయ్,సురేష్ హరే కృష్ణ కొండపల్లి శ్రీనివాస్ గుండ్లపల్లిలుకల్సి ప్రత్యేకంగా శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టుకు విచ్చేసిన స్వామిజీని ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నరేష్ఆచార్య చిన్నజీయ్యర్ స్వామి అశ్రమాన్ని సందర్శించి, అనంతరం అక్కడినుంచి తిరుమల తిరుపతి దేవస్థానంకు వెళ్ళి, అక్కడ రామానంద్ శాఖలోని అతిపెద్ద మఠమైన హథీరామ్ బాబా మఠంలో ఆగి బాలాజీ భగవాన్ని దర్శించుకుంటారన్నారు. ఈనెల 14వ తేదిన ఆయన విజయవాడకువెళ్ళి చిన్నజీయ్యర్ స్వామినికలుసుకుంటారని, ఆలయాల మహంతును కల్సి గణిత ఆలయాల గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తారన్నారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా మఠం నిర్వాహకులు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ సోమవారం ఉదయం మఠంలోనే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మరణ వార్త విన్న పలువురు మఠాధీ శులు,శిష్యులు,భక్తులు, ధార్మిక భక్తులు భారీగా మఠానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మఠ నిర్వాహకులు శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకీ మహరాజ్ అంత్యక్రి యలను మఠం నిర్వాహకులుగా తాత్కలికంగా బాధ్యతలు చేపట్టిన శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్‌గారి ప్రియ శిష్యులు బాల్‌యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు పెద్ద ఏత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజయదేవ్ దాస్‌జీ ఖాకీ మహరాజ్ అంత్యక్రియలను జగన్నాథ్ మఠంనుంచి ప్రారంభంఅయి పురవీధులగుండా పురానాపూల్ సీత్లామాతా దేవాలయం ప్రాంగణంలోగల శ్మశాన వాటికలో అంత్యక్రియలను ఆయన శిష్యులు అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ ప్రత్యేకంగా గురు,శిష్యుల సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లంగర్‌హౌజ్‌లోని రామాలయం మఠ్ మహంత్ రాహుల్‌దాస్‌జీ మహరాజ్,చుడిబజార్ గణేష్ టెంపుల్ నిర్వాహకులు విష్ణు మహరాజ్‌తోపాటు ఉత్తరాది రాష్ట్రాలనుంచికూడ పలువురు మఠాలకు చెందిన మహంత్‌లు,స్వామిజీలు,ఆయన శిష్యులు,స్థానిక భక్తులు భారీగా తరలివచ్చారు.

# విభిన్న అభిరుచుల సమ్మేళనం 'బుక్ ఫెయిర్'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాజకీయవృత్తి/కొత్తకాలానికి కొత్త రాజకీయాలు -పుస్తక రచయిత నేలంటి మధు వినూత్నపుస్తకం బుక్‌ఫెయిర్‌లో అందుబాటులో ఉన్నది. మదీనాగూడ కు చెందిన రజనీప్రభ సందర్శకురాలు మాట్లాడుతూ ఈరోజుల్లో పుస్తకపఠనం బాగా తగ్గిపోవడం బాధాకరమన్నారు. గద్దర్ ఫౌండేషన్-(జీవీసూర్యకిరణ్ 73960 65999)యువ సాహితీవేత్తలకు,యువ వైద్యులకు,నిరుద్యోగ యువతకు,పరిశోధకులకు ఓ వేదికను ఏర్పాటుచేసింది.కార్టూనిస్టుల స్టాల్ ఉన్నది.ఈ స్టాల్‌ను బుక్‌ఫెయిర్‌లో చూసి ఫౌండేషన్‌తో కలిసిపనిచేయవచ్చు.'హియర్ హెచ్‌యూ ఆర్గ్' సంస్థ ఆధ్యాత్మిక సత్యాలు సులభంగా ఓ స్టాల్‌లో అందుబాటులో ఉన్నాయి.సిరి ఇనిస్టుట్యూట్ ఆఫ్ పెయింటింగ్ హిమాయత్‌నగర్ కళాకారులు మనల్ని ఉన్నచోటే కూర్చోబెట్టి మన బొమ్మ వేసి ఇస్తున్నారు.ప్రాజెక్ట్ నవయాన్ హ్యూమన్ రైట్స్ ఇనిస్టిట్యూట్ అంబేద్కర్ విజ్ఞానకేంద్రం ప్రబుద్ధ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో యువసామాజిక కార్యకర్తలకు ఓ వేదికను ఏర్పాటుచేసారు.వేదిక ప్రతినిధులతో బుక్‌ఫెయిర్‌లో(205స్టాల్) మాట్లాడవచ్చు.చిన్నారుల బొమ్మలు -9704490665శిరంశెట్టి ఆనంద్ చిత్రకారుణ్ణి కలసి బాలలు ఆర్ట్‌నేర్చుకోవచ్చు.పుస్తకాలు కొనుకోవచ్చు.బైబిల్ ఉచితంగా అందుకునేదుకు బైబిల్ స్టాల్‌ను సందర్శించవచ్చు.బ్రహ్మకుమారీస్,జిడ్డుకృష్ణమూర్తి రచనలు,సనాతన సంస్థ99510 22290మన సంప్రదాయాల విలువలను తెలుసుకోవచ్చు.ఇ.కే.మాస్టర్ ఆధ్యాత్మిక రచనలు,యోగా.ఆయుర్వేదం గూర్చినేర్చుకోవచ్చు-99483 26835-.తెలుగు,హిందీ, ఉర్దూ సాహిత్యపుస్తకాలు,పిల్లల కార్టూన్ పుస్తకాలు, ఇంగ్లీష్ ఫిక్షన్ బుక్స్,పిల్లల్లో సైన్స్‌పట్ల అవగాహన పెంచే పరికరాలు,ప్రాజెక్టు,మ్యాప్‌లు, బోర్డులు అందుబాటులో ఉన్నాయి.ఆటలుకూడా ఉన్నాయి.పలు ఆధ్యాత్మిక గురువుల సాహిత్యం పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.ది షేర్డ్ మిర్రర్ పబ్లికేషన్స్ దళిత యవతక ఓ వేదిక స్టాల్‌ను మనం చూడవచ్చు.గురు విశ్వస్ఫూర్తి రచనలు -9618887367అందుబాటులో ఉన్నాయి.వలభోజు జ్యోతి తెలంగాణ వంటలపుస్తకం ఓ ప్రత్యేక ఆకర్షణ.రచయిత పెమ్మరాజు విజయరామచంద్ర మాట్లాడుతూ మానవసంబంధాలపైతన రచనలు ఉన్నాయని అన్నారు.పాత తరం గొప్ప రచయితల వైభవాన్ని కొనసాగించడమే ఈ తరం రచయితల లక్ష్యం కావాలని సూచించారు.సైబాబా స్టాల్ ఉన్నది.పలువురు రచయితలు, రచయిత్రులు స్టాల్స్ ఏర్పాటు చేసుకున్నారు.326 గజల్‌సాహితీవేదిక స్టాల్ ఉన్నది.గుంటి భానుమతి 11 కథాసంపుటులను,15నవలలను రచించారు.ఆమె పలువురు రచయిత్రులతో కలసి ఓ స్టాల్ ఏర్పాటుచేసారు. రామకృష్ణమఠం పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.కంప్యూటర్, సాఫ్టవేర్ విశేషాలను కూడా మనం చూడవచ్చు. ఇలా విభిన్న అభిరచులకు అనుగుణమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతిభావంతులైన సాహితీవేత్తలను,కళాకారులను చూడవచ్చు.మాట్లాడుకోవచ్చు.ఎందుకు ఆలస్యం మీరూ బుక్‌ఫెయిర్‌కు పదండి..పలు పుస్తకాల ఆవిష్కరణ,చర్చల్లో పాల్గొనవచ్చు.పోటీపరీక్షలస్టాల్స్‌లో బుక్స్ అందుబాటులో ఉన్నాయి.

## రాగా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ బాలల సందడి



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : రాగాఫైన్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు గురువు రంజని ఆధ్వర్యంలో బాపూజీ నగర్‌లో గణేష్ దేవాలయం(వినాయక దేవాలయం) బ్రహ్మోత్సవంలో బాలలు నృత్యం,సంగీతం కార్యక్రమాలను ప్రదర్శించారు.బాలలు పాటలను పాడారు.నృత్యం చేసారు.గణేశుని దేవాలయం కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా గురువు రంజని మాట్లాడుతూ దేవాలయం ప్రాంగణంలో బాలల ప్రదర్శనలు ఇవ్వడం తమకు గొప్పగా గర్వంగా ఉందని,తాము ఎన్నో కళావేదికలపైన ప్రదర్శనలు ఇచ్చామని కానీ పవిత్రదేవాలయంలో ప్రదర్శన ఇవ్వడం ద్వారా బాలలకు దైవ కృప ఆశీర్వచనాలు ఉంటాయని తాము భావిస్తున్నామని గురువు రంజని పేర్కొన్నారు.దేవాలయ కమిటీ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.టెంపుల్లో కార్యక్రమం ఇవ్వడం ప్రశాంతతను అందస్తుందని, విలువైనదని,దైవం ముందు బాలలు ప్రదర్శన ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని,దేవుని ఆశీస్సులు బాలలకు ఉంటాయన్నారు.యశస్వి,గీతిక,ప్రణిత,క్రితికొండ,యర్షిత,పలక్,సహస్ర,వాహిని,షణ్ముఖి,నిఖిత -బాలలు పాటలు పాడారు,నృత్యం చేసారు.బాలలను కమిటీ వారు అభినందించారు.ఆలయకమిటీకి రంజని కృతజ్ఞతలు తెలిపారు.

# మురుగునీరుకు పరిష్కర దిశగా చర్యలు : చైర్మన్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13): తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల రెండో వార్డులో ఉన్న చెరువులో కలుస్తున్నటువంటి మురుగునీరుకు పరిష్కారం చూపించే విధంగా చర్యలు చేపడుతున్నామని చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రావిరాల లోని రెండో వార్డులో ఉన్న చెరువు వద్ద మురుగునీరు కలుస్తుందని అదేవిధంగా మంఖాల్ తుక్కుగూడ సర్దార్ నగర్ గ్రామాల నుండి కూడా చెరువులోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరుతుందని,ఈ సమస్యకు ఎస్టిపి సిస్టం తీసుకువచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకు వెళ్ళేందుకు చర్యలు తీసుకుంటున్నామని చైర్మన్ తెలిపారు అదేవిధంగా గ్రామంలోని ప్రజలు చెరువు వద్ద చెత్త వెయ్యకూడదని ఒకవేళ వేసిన వారిపైన మున్సిపల్ చర్యలు తప్పవని హెచ్చరించారు అదేవిధంగా మున్సిపల్ ప్రజలు అభివృద్ధికి తోడ్పడే విధంగా బాధ్యతాయుతంగా నడవాలని తెలిపారు.

## సామాజిక న్యాయం రాహుల్ ఆశయాలతోనే సాధ్యం-ఆళ్ళ రామకృష్ణ



సమగ్ర కులగణన జరగాలని ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ళ రామకృష్ణ పేర్కొన్నారు.కేవలం బీసీ కులగణన వల్లప్రయోనం ఉండదన్నారు.కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ లక్ష్యం కూడా సమగ్ర కులగణనేనని అన్నారు.సమగ్ర కులగణన ద్వారానే బీసీల వాటా ,హక్కులను కోరే అవకాశం ఉంటుందని ఆళ్ళ అన్నారు.తెలంగాణ సీఎం కూడా సమగ్ర కులగణనకు తీర్మానం చేయాలని డిమాండ్ చేసారు.ఈ విషయమై తాముఉద్యమాలు చేయనున్నట్లు ఆళ్ళ పేర్కొన్నారు.అన్ని బీసీ,ప్రజాసంఘాలు ఈ దిశగా ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.అప్పుడే రాహుల్ ఆశయాలు,సామాజిక న్యాయంసాధ్యమన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# అవినీతి అధికారులను ఉపేక్షించం

-మహేశ్వరం ఎమ్మార్వోపై బదిలీ వేటుప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్‌కు అనుమతించిన ఎమ్మార్వో - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఎమ్మార్వోపై ఫిర్యాదు - బదిలీ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13): అధికారులు వృత్తిధర్మాన్ని మరిచి అవినీతి, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలో అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ కు అనుమతి వచ్చేలా నిబంధనలు తుంగలో తొక్కిన ఎమ్మార్వో ఎండీ మహమూద్ అలీని హెచ్ఎంఆర్ఎల్ కు బదిలీ చేశారు.రెండ్రోజుల క్రితం కేఎల్ఆర్ కు బాధితులు ఫిర్యాదు చేయటంతో వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె. శశాంక దృష్టికి తీసుకెళ్లారు కేఎల్ఆర్. చేవెళ్ల పార్లమెంట్ మహేశ్వరం నియోజకవర్గంలో అధికారులు ఎవరైనా అవినీతి, అక్రమాలు, కబ్జాలకు పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపేక్షించబోమని హెచ్చరించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

**మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై కెఎల్ఆర్ ఆగ్రహం..** ఉద్యమ సభ నల్గొండలో కేసిఆర్ ఎందుకు పెట్టారుతెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు బీఆర్ఎస్ కుట్రకృష్ణా జలాలు వాటా కోసం ట్రైబ్యునల్ మీటింగ్స్ వెళ్లని నాటి కేసీఆర్ సర్కార్. ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతున్నారు. పదేళ్లు ఏం చేశారు. ఫామ్ హౌస్‌లో పడుకున్నారా,కాళేశ్వరం కట్టి లక్షన్నర కోట్లు వృధా చేసి కృష్ణా, గోదావరి జలాల వాటాను ఆంధ్రకు కట్టబెట్టి ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ పై పిట్టల దొర సర్కస్ మాటలు ఇప్పుడు జనం నమ్మే స్థితిలో లేరని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల కోసం కేసీఆర్ జిమ్మిక్కులు సభలుప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు మంగళం పాడి రంగారెడ్డి జిల్లాను ఏడారి చేశారని,.బీఆర్ఎస్ గల్లీలో లేదు ఢిల్లీలో లేదని ఎంపీ ఎన్నికలతో కారు షెడ్డుకు పోవటం ఖాయామని తెలిపారు.

# మణికొండలో వ్యాలి ఓక్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం..



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): 2024 లో జాతీయ స్థాయిలో జరిగిన ఐఐటి జెఈఈ మెయిన్ పరిక్షా ఫలితాలలో వ్యాలి ఓక్ జూనియర్ కళాశాల విద్యార్థి రాజా హర్షిత్‌రెడ్డి (240310018808) 99.917శాతం సాధించి మరియు మ్యాథమ్యాటిక్స్‌లో 100 శాతం సాధించి కళాశాలకు తిరుగులేని విజయం అందించాడని కళాశాల డైరెక్టర్స్ జి.జగన్‌రావు, డా. ఎన్.శ్రీనివాసరావు, కె.వి.సుబ్బారావు, ఎస్.వంశీధర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వ్యాలి ఓక్ జూనియర్ కళాశాల నుండి 250 మంది విద్యార్థులు పరీక్షలకు హజరవగా వారిలో 50 మందికి పైగా విద్యార్థులు 90శాతం పైగా మార్కులు సాధించడం గొప్పవిషయం అన్నారు. కళాశాల స్థాపించిన కొద్ది కాలంలోని తిరుగులేని మణిహారంగా విరాజిల్లుతున్న మా కళాశాల, ముందు ముందు ఎన్నో అద్భుతాలు సాధిస్తుందని, విద్యార్థులకు సహకరిస్తున్న వారి తల్లిదండ్రులకు అభినందనలు తె లిపారు.

# 'గోగీత' డాక్యుమెంటరీ ప్రదర్శన...

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : మానస ఆర్ట్ థియేటర్స్,తెలంగాణ భాషా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో డా.నిట్టల గోపాలకృష్ణ (లక్ష్మణ రేఖ గోపాలకృష్ణ) రచించి,నిర్మించిన 'గోగీత' డాక్యుమెంటరీని రవీంద్రభారతిలో ప్రదర్శించారు.సినీనటుడు సుమన్, ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి,రోజారమణి,నటి కవిత,మామిడి హరిక్రిష్ణ,వెంకటరమణశర్మ,పులివర్తి కృష్ణమూర్తి, నంగునూరిచంద్రశేఖర్ అతిథులుగా పాల్గొన్నారు.కవి రఘుశ్రీ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.బండారుపల్లి రామచంద్రరావు,డా.లలితవాణి,కోకాభవాని కార్యక్రమంలోపాల్గొన్నారు.

## 20న 'ప్రేమించడం తప్పా?' నాటిక ప్రదర్శన-మాడుగుల



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర చలన చిత్రనాటక రంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో 'రవి అండ్ రవి' ఆర్ట్ అసోసియేషన్ -ఆధ్వర్యంలో ఈనెల 20న సా.6గం.లకు రేణుకా ఎల్లమ్మ గుడి న్యూ రాఘవేంద్రనగర్‌మల్లాపూర్‌లో 'ప్రేమించడం తప్పా?'సాంఘిక నాటకాన్ని ప్రదర్శించనున్నారు. యువకళావాహిని సంస్థ అధినేత లంక లక్ష్మీనారాయణకు ఘనసత్కారం ఉంటుంది.ఈమేరకు సంస్థ కార్యదర్శి మాడుగుల వెంకట కృష్ణమోహన్( ఈ నాటక రచయిత,దర్శకులు) ఓ పత్రికాప్రకటనలో ఈ వివరాలను తెలిపారు.చలాకీ తార జి.మనుప్రియ,ఐరేని రమేశ్‌గౌడ్,రామాయణం సత్యనారాయణ, గోవింద్‌సత్యనారాయణ, ఫణీందర్,సాయిపవన్, అరవింద్‌లు ఈ నాటికలో నటించనున్నారు.ప్రముఖ సాహితీ,కళాకారులు-డా.చింత భాస్కర్,రాజశేఖర్,శ్రీనివాస్‌రెడ్డి,కొండ రాంబాబు,రసూల్‌కు సత్కారం ఉంటుందని 'రక్తకన్నీరు నాగభూషణం ,బళ్ళారి రాఘవ అవార్డుల'- గ్రహీత మాడుగుల వెంకట కృష్ణమోహన్ తెలిపారు.